కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
సోమవారం 19 ఫిబ్రవరి 2024 8 పేజీలు

## ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- కుల గణన చరిత్రాత్మక నిర్ణయం - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సూర్య జగిత్యాల




(వివరాలు 2లో)



## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీపద్మావతి సమేత

# శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పట్టణంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా ఆదివారం రోజున శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేలాది మంది భక్తుల కన్నులు వేచి చూస్తుండగా సమస్త దేవతలను సమాయత్త పరిచే వేద మంత్రాల మధ్య కన్నుల పండువగా జరిగింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహణలో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అమ్మవారి తరపున మంత్రి పొన్నం ప్రభాకర్, స్వామి వారి తరుపున ఆలయ ఈ.ఓ, ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ చకిలం శ్రీనివాస్ వేడుకలో పాల్గొనగా వేద పురోహితుల (మిగతా 2లో)





# హలో.. జీవన్ రెడ్డిని మాట్లాడుతున్న...!

- ప్రజా సమస్యలపై అలుపెరగని పోరు
- సగానికి పైగా సమస్యలు ఫోన్ లోనే పరిష్కారం
- ఓడిపోయినా ప్రజల మధ్యనే జీవితం
- పట్టభద్రుల ఎమ్మెల్సీకి ప్రజల నీరాజనం

సూర్య జగిత్యాల

గత 40 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం, ఎన్ని పదవులు వరించినా సాదాసీదా జీవితం, తన కుటుంబానికంటే కూడా ప్రజలకే ఎక్కువ ప్రాముఖ్యం, పార్టీ గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పుడు సైతం చలించకుండా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే సత్తా కలిగిన నాయకుడు... ఇవన్నీ జీవన్ రెడ్డి సొంతమని ఆయన ద్వారా సమస్యలు పరిష్కరిం చుకున్న ప్రజల నమ్మకం. ఎల్లప్పుడూ నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని (మిగతా 2లో)





## యద్దేచ్చగా మొరం, మట్టి

# అక్రమ తవ్వకాలు

- అధికార పార్టీ నాయకుడి అండతో సాగుతున్న మట్టి వ్యాపారం
- గుట్టలు, చెరువు, కుంటలను తవ్వేస్తున్న వ్యాపారులు
- అధికారుల కనుసన్నల్లోనేనా అక్రమ రవాణా



సూర్య కోనరావుపేట

కోనరావుపేట మండలంలో అధికారపార్టీకి చెందిన మండల నాయకుడి అండదండలతో మట్టి, మొరం వ్యాపారం మూడు టిప్పర్లు, ఆరు ట్రాక్టర్లుగా సాగుతోంది.గ్రామాల్లోమట్టికి, మొరానికి డిమాండ్ పెరగడంతో ఇళ్ల నిర్మాణం, రోడ్డు సైడ్ బర్మ్ కోసం, ప్లాట్ల క్రయ, విక్రయాల కోసం అత్యధిక వినియోగం ఉండడంతో అక్రమంగా తవ్వకాలను కొనసాగిస్తున్నారు.గత వారం రోజులుగా ఈ మట్టి, మొరం వ్యాపారం సాగుతున్న అధికారులకు తెలిసిన చోద్యం చూస్తున్నారు. అయితే అధికార పార్టీకి చెందిన నాయకుడి కనుసన్నల్లోనే ఈ వ్యాపారం తంతు కొనసాగుతుండడం, (మిగతా 2లో)

## డా.బి.ఆర్. అంబేడ్కర్ బస్ స్టేషన్‌లో

# మేడారం జాతర క్యాంపు ప్రారంభం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

తేది: 18.02.2024 నుండి తేది: 25.02.2024 వరకు జరుగనున్న మేడారం జాతరను పురస్కరించుకొని కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతర క్యాంపును కరీంనగర్ రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి మొదటి బస్సును ప్రారంభించి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ మహాలక్ష్మి మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యము పథకము (మిగతా 2లో)



# ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**సూర్య జగిత్యాల**

ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ థియేటర్ లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధ్యక్షత నిర్వహించిన మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. మున్నురు కాపు నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరగా, పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.ఆది శ్రీనివాస్, జీవన్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజా సేవ చేస్తున్న జీవన్ రెడ్డికి మున్నూరు కాపులు తోడుగా నిలువాలని పిలుపునిచ్చారు. జీవన్ రెడ్డి నిజాయితీకి ఓటువేసి, గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. అందరం సమష్టిగా పనిచేసి, జీవన్ రెడ్డిని పార్లమెంట్ కు పంపిస్తామని ఉద్ఘాటించారు. అన్ని వర్గాల ప్రజల మధ్యవుంటు ప్రజాసేవ చేస్తున్న జీవన్ రెడ్డి నిరాడంబరత అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డినీ 50 వేల మెజారిటీతో గెలిపించుకోవాలని ఆది శ్రీనివాస్ కోరారు. కుల గణన చేయడం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని, వెనక బడిన వర్గాల ప్రజల అభివృద్ధికి కుల గణన ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మున్నూరు కాపుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కి విన్నవించగా సీఎం సానుకూలంగా స్పందించారని ప్రభుత్వ విప్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తనను ప్రజలు రైతు బిడ్డగా ఆదరించారన్నారు. రైతు పక్షపాతినని తాను స్వయంగా పొలం సాగు చేస్తున్నానని తెలిపారు. వ్యవసాయమే ఉపాధిగా దేశానికి అన్నం పెట్టేది రైతులని చెబుతూ నాకు మొదటి నుండి మున్నూరు కాపులు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఓటమికి తన పొరపాటు కూడా ఉందని జీవన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అంగడి చిట్టి లేనిది జగిత్యాల మున్సిపాలిటీ ఒక్కటి మాత్రమేనని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగడి చిట్టి నిలిపివేయాలని ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టాలని తాను సూచించానని అన్నారు ప్రజా సేవ చేసేందుకు పదవి అవసరం లేదని సంకల్పం ఉండాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మున్నూరు కాపు కళ్యాణ మంటపం, సంఘ భవనం పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి,రాచకొండ శ్రీరాములు, హరి అశోక్ కుమార్ , చిట్ల అంజన్న, పుప్పాల అశోక్, తాడేపు రాధ,తాండ్ర సురేందర్, పుప్పాల గంగాధర్, చిట్ల రవీందర్, ఆకుల నాగరాజు, ఒడ్నల రాజశేఖర్, తాడేపు రమణ, కృష్ణానంద రెడ్డి, పెద్ద ఎత్తున మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.

# యద్ధేచ్ఛగా మొరం, మట్టి అక్రమ తవ్వకాలు

(మొదటి పేజి తరువాయి)

అధికారులకు చెప్పినంకే ఈ వ్యాపారం చేస్తున్నాని తెలపడం కొసమెరువు.. ఆయా గ్రామాల పరిధిలో గల రెవెన్యూ గుట్టలు, ప్రభుత్వ చెరువు, కుంటల్లో తవ్వకాలు చేపడుతున్నారు. పట్టపగలే యదేచ్ఛగా దందా కొనసాగిస్తున్నా, ఒత్తిళ్లు, ఇతర కారణాలతో అధికారులు అటు వైపుచూడడం లేదు. కోనరావుపేట మండలం మామిడిపల్లి, బావుసాయిపేట గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్రమంగా మట్టి, మొరం వ్యాపారం సాగుతోంది. మామిడిపల్లి గ్రామ శివారులో నీటితో ఉన్న చిన్నన్న, పెద్దన్న కుంటలో పట్టపగలే జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తరలిస్తున్నారు. పుట్టల మల్లన్న నుంచి వేములవాడ మండలం హన్మాజిపేట గ్రామం వరకు ఉన్న తారు రోడ్డు సైడ్ బర్మ్ కోసం మట్టిని ఆక్రమంగా తరలిస్తున్నారు. ఈ వ్యాపారానికి సదరు నాయకుడు అభివృద్ధి పనుల కోసం చేపడుతున్నామనడం విశేషం. అదేవిధంగా బావుసాయిపేట గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల వెనుక భాగంగా ఉన్న రెవెన్యూ గుట్టను సైతం ఎక్స్ వేటర్ సహాయంతో తవ్వేస్తున్నారు. ఇదంతా అధికారులకు ముందే సమాచారం ఇచ్చి దందా సాగిస్తుండడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్ష నాయకులు సైతం విలేకర్ల సమావేశాల్లో సైతం మట్టి వ్యాపారం పై మాట్లాడిన అధికారులు పట్టించుకునే వారే కరువయ్యారు. కోట్ల నిధులతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టిన వ్యాపారి మట్టిని తరలించేందుకు భూగర్భ శాఖతో పాటు రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారుల నుంచి అనుమతులు పొందాల్సి ఉండగా, అవేమి పట్టించుకోకుండా స్థానిక అధికార పార్టీ నాయకుడి అండ దండతో అక్రమ మట్టి వ్యాపారం సాగిస్తున్నాడు. అదేవిధంగా ప్రతి యేటా గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు అధికంగా కావడం, వాటి బరంతి కోసం మట్టి, మొరం అవసరముండగా, అధికారులు అనుమతులు ఇవ్వాల్సి ఉండగా, వాటిని పట్టించుకోకపోవడంతో అక్రమ తవ్వకాలు చేస్తూ, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు. అడపదడప పోలీసులు మట్టి వ్యాపారానికి అడ్డుకట్టవేసేందుకు పట్టుకున్న వాటికి జరిమనాల కోసం రెవెన్యూ, మైనింగ్ శాఖలు పంపించిన జరిమానాలు కట్టి, తిరిగి యదేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. మారుమూల గ్రామాల నుంచి వ్యాపారం సాగిస్తుదడం, ఆటువైపు ఉన్నతాధికారులు రారని ధీమాతోనే ఈ దందాను కొనసాగిస్తున్నారు.ప్రకృతి ఇచ్చిన సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నప్పటికీ, వాటిని విస్మరించడమే కాకుండా ధ్వంసాలకు పాల్పడడం, భావి తరాలకు సంపద లేకుండా చేస్తున్నారని ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్న పట్టించుకునే వారేలేకుండా పోయారు. ఇండ్ల నిర్మాణం కోసం మట్టిని, మొరం తరలిస్తుంటే, వాటిని పట్టుకోని హంగామ సృష్టించే అధికారులు మాత్రం గత వారం రోజులుగాఎలాంటి అనుమతులు లేకుండా, యదేచ్ఛగా మట్టి, మొరం వ్యాపారం సాగిస్తున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమాలకు తావిస్తుంది. ఈ అక్రమ దందా పై తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు వివరణ కోరగా మట్టి దందా కోసం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదనీ, కుంట నుంచి మట్టిని తీసే విషయం తన దృష్టికి రాలేదన్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తే విచారణ జరిపి, చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేకుండా ఎవరూ మట్టిని తరలించిన ఉపేక్షించేది లేదన్నారు.

# హలో.... జీవన్ రెడ్డిని మాట్లాడుతున్న....!

(మొదటి పేజి తరువాయి)

ఉంటూ ప్రజలకు చిన్న సమస్య ఎదురైనా నేనున్నా అని వెళ్లే జీవన్ రెడ్డిని ప్రజా ప్రతినిధులు స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిమానులు అభిప్రాయపడు తుంటారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి 1981లో పంచాయతీ సమితి ప్రెసిడెం ట్గా తన రాజకీయ జీవితం ప్రారంభించి1983, 1989, 1996, 1999, 2004, 2014 లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. రెండుసార్లు మంత్రిగా కొనసాగారు. రెండు సార్లు కేసిఆర్ పై ఎంపిగా పోటీ చేశారు. 2019 నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. తనను నమ్ముకున్న ప్రజలకు దూరంగా గడపడం ఇష్టపడని జీవన్ రెడ్డి ప్రతిరోజూ తెల్లవారుజాము నుండే ప్రజల కోసం తన "ఇందిరా భవన్" లో అందుబాటులో ఉంటారు. చివరికి అల్పాహారానికి కూడా ఇంట్లోకి వెళ్లకుండా తన వద్దకే తెప్పించుకొని అల్పాహారం చేస్తూ కూడా ప్రజల సమస్యలు వినడానికి ఆయన ఎక్కువగా ఇష్టపడుతుంటారు. తన వద్దకు వచ్చే వారికి పార్టీలకు అతీతంగా పనిచేసి పెడుతుం టారని ఆయన అభిమానులు చెప్తుంటారు. ప్రతిరోజు ఉదయం ఆయన ఇంటి ముందు భారీగా జనం తమ సమస్యల పరిష్కారం కోసం వేచి చూస్తుంటారు. వీరి సమస్యలు వింటూ తన వ్యక్తిగత సహాయకులకు సంబంధిత అధికారులకు ఫోన్ కలపమని ఆదేశించి అప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడి సగానికి పైగా సమస్యలు ఫోన్లోనే పరిష్కరిస్తుంటారు. విద్యా, వైద్యం, కొలువులు, బదిలీలు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, ప్రమాదాలు, అభివృద్ధి, ఇలా సమస్య ఏదైనా జీవన్ రెడ్డి వద్దకు వెళితే పరిష్కారం తప్పకుండా దొరుకుతుందని నియోజకవర్గ ప్రజలు గట్టిగా నమ్ముతారు. ఇటీవల ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలైనప్పటికీ ఫలితాలు వెలువడిన కొన్ని గంటలకే తన ఇందిరా భవన్లో ప్రజలతో అందుబాటులో ఉంటున్న జీవన్ రెడ్డి రోజురోజుకు ప్రజలకు మరింత చేరువవుతున్నారని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జీవన్ రెడ్డిని ఎంపీగా బరిలో నిలపనుండగా తన గళం ఢిల్లీలో కూడా వినిపించడం కోసం జీవన్ రెడ్డి సమాయత్త మవుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందు నుంచే తన ప్రయత్నాలు కొనసాగి స్తున్నారు. ఎంపీగా గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయన ప్రజా సమస్యలను పెడచెవిన పెట్టకుండా వాటిని పరిష్కరిస్తూనే తన భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటున్నారు. జీవన్ రెడ్డి లాంటి నాయకుడు కీలక పదవులను పొందినట్లయితే నియోజకవర్గం సమస్యలు లేని నియోజకవర్గం గా మారుతుందని చర్చ కొనసాగుతుంది.

**ప్రజా ప్రతినిధులు జీవన్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలి**

**ఆకుల నాగరాజు, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్**



ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరం శ్రమించే జీవన్ రెడ్డి లాంటి నాయకులను వివిధ హెూదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు స్ఫూర్తిగా తీసుకోవాలి. తన వద్దకు వచ్చే ప్రజలను విసుక్కోకుండా తనతో అయ్యే పనులు చేయడమే కాకుండా తనతో కాని పనులు ఏవైనా ఉంటే వాటి పరిష్కార మార్గం చూపే గొప్ప నాయకులు జీవన్ రెడ్డి.

## అంగరంగ వైభవంగా
# శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

(మొదటి పేజి తరువాయి)



మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాల మధ్య సుముహూర్త ఘడియల్లో కళ్యాణ దాన కార్యక్రమం జరిగింది.లక్ష్మీ నారాయణ ధ్యానంతో, గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి, వేద పండితులు కళ్యాణం యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదంతో పాటు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.

# డా.బి.ఆర్. అంబేడ్కర్ బస్ స్టేషన్‌లో మేడారం జాతర క్యాంపు ప్రారంభం

(మొదటి పేజి తరువాయి)

అమలు తరువాత జరుగుచున్న తెలంగాణ కుంభ మేళాగా పరిగణించబడే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు తగినన్ని బస్సుల ఏర్పాటుతో పాటు వారి సౌకర్యార్థం చలువ పందిళ్లు,క్యూ రేలింగ్స్, త్రాగు నీరు, వైద్య సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమములో రావికంటి కృష్ణ కిషోర్, మీల్స్ ఆన్ వీల్స్ చీఫ్ కోఆర్డినేటర్. లయన్స్ క్లబ్, కరీంనగర్ వారిచే మేడారం జాతరను పురస్కరించుకొని ఇతర రీజియన్ల నుండికరీంనగర్లో విధులు నిర్వర్తించుటకు వచ్చుచున్న సిబ్బందికి భోజన వసతి కల్పించుటకు ముందుకు వచ్చారు. వారికి రీజియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కావున ఇట్టి సదవకాశాన్ని భక్తులు సద్వినియోగ పరచుకొని భక్తులు ఆర్టీసీ బస్సులలో సురక్షితముగా ప్రయాణము చేసి శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని వారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.ఈ కార్యక్రమములో కరీంనగర్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) ఎస్. భూపతిరెడ్డి,డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( మెకానికల్ ) కె. సత్యనారాయణ, కరీంనగర్ – 1, 2 డిపోల మేనేజర్లు ఎల్. మల్లేశం, వి. మల్లయ్య, సూపర్వైజర్లు ఆర్.జ్యోత్న్న, విజయలక్ష్మి, కమల, తిరుపతి, నజీర్, వీరస్వామి, అంజయ్య, రెండు డిపోలకు చెందిన ఎంప్లాయి వెల్ఫేర్ బోర్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలవికాస సేవలు అభినందనీయం

**కాంగ్రెస్ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్**

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో అనాథ బాలల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు ప్రణవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు బాల వికాస కోఆర్డినేటర్లు సభ్యులు పూలు చల్లుతూ బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని అన్నారు. కన్నతల్లిని ఉన్న ఊరును మర్చిపోకూడదనే నానుడిని నిజం చేస్తూ బాలక్క విదేశాల్లో ఉండి ఇక్కడ చేస్తున్న సమాజసేవలో ప్రతి ఒక్కరం పాలు పంచుకోనీ వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఆయన అన్నారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని దానిని నివారించడానికి ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ నిషేధించాలని బాల వికాస పేరుతో బట్ట బ్యాగులు తయారు చేయించి అందరికీ అందజేయాలని దానికి తన వంతు సహాయం అందిస్తానని ఆయన తెలిపారు. ఉచితాలు ఎక్కువ రోజులు నిలబడవని నైపుణ్యం పెంచుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు. వికాస బాలల పుట్టినరోజుకు తమ తమ పనులు విడిచిపెట్టుకొని ఇంత పెద్ద మొత్తంలో హాజరైన బాల వికాస తల్లులకు అభినందనలు తెలియజేశారు. కేక్ కట్ చేసి వికాస పిల్లలకు తినిపించి వారి వారి ఉదార స్వభావాన్ని ప్రేమను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య గూడేపు సారంగపాణి కసబోజుల వెంకన్న సుంకరి రమేష్ పర్లపెల్లి నాగరాజు ఎండి సజ్జత్ ఎండి సలీం ఎండి ఇమ్రాన్ జిడిపిఎ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభు, రాజేంద్రప్రసాద్ బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ సూపర్వైజర్ లత జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన కోఆర్డినేటర్లు సుమలత సరోజన జ్యోతి ఖాజాభీ అమూల్య బాలవికాస సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భరత జాతి వీరయోధుడు ఛత్రపతి శివాజీ జయంతి నేడు

**సూర్య జూలపల్లి**

భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు.. యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే చత్రపతి శివాజీ జయంతి నేడు. మరాఠా రాజ్య స్థాపకుడు శివాజీ గొప్ప యోధుడు. అలాంటి యోధుడి జన్మధినాన్ని భారత దేశమంతటా వేడుకగా జరుపుకుంటుంటారు. మరీ ముఖ్యంగా మహారాష్ట్రలో పండగలాగా జరుపుకుంటారు. మాస్టర్ స్ట్రాటజిస్ట్?గా పేరుగాంచిన ఛత్రపతి శివాజీ మొఘలులపై అనేక యుద్ధాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని రూపొందిచాడు. 1674లో శివాజీకి చక్రవర్తిగా పట్టాభిషకం జరిగింది. అలాంటి గొప్ప వీరయోధుడి 394వ జయంతి నేడు.

ఛత్రపతి శివాజీ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన విషయాలు..

**1. ఛత్రపతి శివాజీ జననం..**

ఛత్రపతి శివాజీ క్రీ.శ. 1630 ఫిబ్రవరి 19వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి పుణ్యదంపతులకు జన్మించాడు. వీరు మహారాష్ట్రలోని వ్యవసాయ బొస్లే కులానికి చెందిన వారు.

**2. శివాజీ పేరు వెనకగల రహస్యం..**

శివాజీ తల్లి జీజియ బాయ్ యాదవ్ క్షత్రియ వంశమునకు చెందిన ఆడ పడుచు. శివాజీ పుట్టడానికి ముందు పుట్టిన వారందరూ మృతి చెందగా ఆమె పూజించే దేవత అయిన శివై పార్వతికి పూజించగా శివాజీ పెట్టి క్షేమంగా అన్నాడు. దీంతో ఆయననకు ఆ పేరు పెట్టారు.

**3. శివాజీ వీరత్వం..**

శివాజీ 17 ఏళ్ళ వయసులో శివాజీ మొట్టమొదటి యుద్ధం చేసి బిజాపూర్ సామ్రాజ్యానికి చెందిని తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. మరో మూడేళ్లలో కొండన, రాజ్ ఘడ్ కోటలను సొంతం చేసుకొని.. పూణే ప్రాంతాన్నంతా తన



స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు.

**4. ఛత్రపతి శివాజీకి మరోపేరు..**

ఛత్రపతి శివాజీని మౌంటైన్ ఎలుక అని పిలుస్తారు. అలాగే గెరిల్లా యుద్ధ వ్యూహాలకు ఛత్రపతి శివాజీని ప్రసిద్ధిగా కొలుస్తారు.

**5. మొఘలులతో యుద్ధాలు..**

1660లో ఔరంగజేబు తన మేనమామ అయిన షాయిస్తాఖాన్‌కు లక్షకుపైగా సుశిక్షుతులైన సైన్యాన్ని, ఆయుధాలను అందించి శివాజీని ఓడించి దక్కన్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకొని రమ్మని పంపించాడు. బలమయిన షాయిస్తాఖాన్ సేన ముందు శివాజీ సేన తల వంచక తప్పలేదు. శివాజీ ఓటమి అంగీకరించి పూణే వదిలి వెళ్ళవలసి వచ్చింది. పూణేలో శివాజీ నిర్మించిన లాల్ మహల్‌లో షాయిస్తాఖాన్ నివాసం ఏర్పరుచుకొన్నాడు.

**6. పరిపాలనా విధానం..**

ఛత్రపతి శివాజీ యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా.. పరిపాలనా విధానంలో కూడా అగ్రగణ్యుడు. తన రాజ్యంలో మంత్రిమండలి, విదేశాంగ విధానంతోపాటు, గూఢచారి వ్యవస్థను కూడా ఏర్పాటు చేశాడు. ప్రజల ప్రభువుగా పరిపాలన చేస్తూ.. వ్యక్తిగత విలాసాలకు ఏలాంటి తావివ్వలేదు.

**7. ఛత్రపతి శివాజీ కోటలు..**

ఛత్రపతి శివాజీ మరణించేనాటికి 300 కోటలు ఆయన అధీనంలో ఉండేవి. కొండ ప్రాంతలలో సాంకేతిక విలువలతో కోటలను నిర్మించడం శివాజీకి అలవాటు. అలా నాసిక్ నుంచి మద్రాసు వరకు ఉన్న జింగీ వరుక 1200 కిలోమీటర్ల మధ్య దాదాపు 300 కోటలను నిర్మించాడు.

**8. మతసామరస్యం..**

శివాజీకి మత బోధనలపై ఆసక్తి ఎక్కువగా ఉండేది. ఎక్కువగా హిందూ సాధువులతో సమయానికి వెచ్చించేవాడు. సహజంగా శివాజీ భవాని దేవి భక్తుడు. కేవలం హిందూ దేవాలయాలు మాత్రమే కాకుండా.. ఎన్నో మసీదులు కూడా కట్టించారు. అలాగే ఆయన సైన్యంలో మూడొంతలు ముస్లింలు ఉండేవారు. హైదర్ ఆలీ, ఇబ్రహీం ఖాన్, సిద్ధి ఇబ్రహీం వంటివారు సైన్యంలో కీలక పదవులలో ఉండేవారు.

**9. సూరత్ యుద్ధం..**

1664 నాటికి సూరత్ నగరం ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉండేది. దీంతో శివాజీ ఆ నగరంపై దాడి చేసి ధనంతోపాటు.. ఆయుధాలను దోచుకున్నాడు. అలాగే వేలాదిమందిని తన సైన్యంలో చేర్చుకున్నాడు. తర్వాత మొఘలుల, బీజాపూర్ సుల్తానుల కోటలను ఒక్కొక్కటిగా తన సొంతం చేసుకున్నాడు.

**10. యుద్ధంలో శివాజీ పలికే మాట..**

బీజాపూర్ సుల్తాన్ అరబ్, పర్షియా, ఆఫ్ఘన్ నుంచి మెరికల్లాంటి పదివేల మంది కిరాయి సైనికులను శివాజీని అంతమొందించేందుకు పథకం వేశారు. అయితే శివాజీ 5000 మరాఠా యోధులతో కలిసి కొల్హాపూర్ వద్ద వారిని ఎదుర్కొన్నాడు. ఆ యుద్ధంలో శివాజీ హర హర మహాదేవ అని పలుకుతూ.. యుద్ధంలో విజృంభించి.. విజయం సాధించాడు. దీంతో కేవలం సుల్తానులే కాకుండా.. మొఘల్ చక్రవర్తి అయిన ఔరంగజేబుకు కూడా శివాజీ అంటే వణుకు పుట్టింది.

**సేకరణ: తాటిపెల్లి శ్రీనివాస్**
**సూర్య ప్రతినిధి జూలపల్లి**

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాలికలు,బాలుర సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. 40 మంది బాక్సింగ్ క్రీడాకారులు ఇందులో పాల్గొనడం జరిగింది. ఈ సెలక్షన్లో ప్రతిభ చూపిన వారిలో గుర్రాల హరిహర మోడల్ స్కూల్ ఎలగందలు ,జి శివకృష్ణ(సైనిక్ స్కూల్) కే రాజు (సైనిక్ స్కూల్), డి వర్షిత్ కుమార్ సైనిక్ స్కూల్ . బాలికల విభాగంలో లో ఈ లక్ష్మీ లీల, గుర్రాల హరిణి శ్రీ ,ఠాకూర్ తేజస్విని ఎంపికైనారు . పెద్దపల్లి జిల్లా తరపున పవన్ జడ్.పి.హెచ్.ఎస్ కనగర్తి, ఆర్ బాలరాజ్ జడ్పీహెచ్ఎస్ కనగార్తి, ఓ అక్షయ్ కార్తీ ,బాలిక విభాగంలో పెండం కావ్య శ్రీ ,దామరిచి చ రని, వేల్పుల అక్షిత ,ఆర్ కళ్యాణి ,కె అక్షర మంచి ప్రావీణ్యం చూపారు. వీరు 21-2-2024 నుంచి22-2-2024 తేదీల్లో సికింద్రాబాద్ లాలాగూడ రైల్వే ఇన్స్టిట్యూట్లో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ సబ్ జూనియర్ బాలికల, బాలుర పోటీల్లో పాల్గొంటారు. వీరిని జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి సత్యనారాయణ ,కొత్తకొండ సంపత్ కుమార్, కరీంనగర్ బాక్సింగ్ బాధ్యులు జి మురళి, ఎం శ్రీకాంత్ కోచ్ , కోచ్ పృథ్వీరాజ్ ,సిరిసిల్ల బాక్సింగ్ బాధ్యులు గోల్కొండ శ్రీరామ్, బాక్సింగ్ పిల్లల తల్లిదండ్రులు కుమార్ స్వామి రఘువీర్ సింగ్ ,జడ్.పి.హెచ్.ఎస్ కనగార్తి పిటి రాకేష్ అభినందించారు.

# శ్రమదానం తో కాలువ పూడిక తొలగింపు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలోని ఊర చెరువు లోకి వరద కాలువ తూం ద్వారా వచ్చే నీటి కాలువలో ఇసిక,మట్టి తో కాలువ మూసుక పోయి గ్రామ చెరువులోకి నీటి ప్రవాహం రాకుండా అడ్డుకొని ఉండటంతో అట్టి ఉసికే,మట్టిని ఆదివారం రోజు కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ముస్కెం జలంధర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లింగంపెల్లి లక్ష్మి పతి,లింగంపెల్లి భూమేష్,పాతాల ప్రభాకర్,పిట్టల రాజు,పాకల్ల గణేష్,మస్కెం క్రాంతి,ముస్కెమ్ నాగరాజు,బద్దం గంగారెడ్డి,గొల్లపెల్లి లచ్చం,ముస్కం కృష్ణ గౌడ్, శ్రమదానం చేసి కాలువలోని ఇసికే,మట్టిని తొలగించి కాలువ ద్వారా గ్రామ చెరువుకు నీళ్ళు అందించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ ఈ ఈ సంతు ప్రభాకర్ రావు, డీ ఈ శ్రీనివాస్, ఏ ఈ ఉషా సింఫ్,వర్క్ ఇన్స్పెక్టర్ ఎండీ హర్షద్,గ్రామ మాజీ వార్డు మెంబర్ గణేష్,కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు గంగరాజం,మెన్నెని ప్రభాకర్ రావు,మైనార్టీ సెల్ ఎండీ జాఫర్ లు అభినందించారు.

# హుజురాబాద్ లో క్రైస్తవుల శాంతి ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**



జన్వాడలో క్రైస్తవుల పై జరిగిన దాడిని నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలో పాస్టర్స్ ఆధ్వర్యంలో క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో వారు మౌనంగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశం అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. క్రైస్తవులపై దాడి జరగడం దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ నవీన్ కుమార్, రాజ్ కుమార్, సతీష్, ఉదయ్ కుమార్, జాను, ప్రభాకర్, గంగరాజు, దేవదాస్, సొల్లు బాబు, బాబయ్య, దశరథం, బిక్షపతి, కవిత, నవీన్, కృప రాజ్, సరళ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట పోచమ్మ ఆలయంలో చోరీ

**సూర్య మల్యాల**



మల్యాల మండలం లోని ముత్యంపేటగ్రామంలో పోచమ్మ ఆలయంలో శనివారం రాత్రి హుండీ చోరీకి గురైంది ఆలయంలో హుండీ ని పగలగొట్టి సుమారు 20వేల నగదు బంగారం వెండి అభరణాలు అపహరించినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ విషయాన్ని గురించి ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ మేరకు ఆలయానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టుతెలిపారు

# వచ్చే నెల 3న వీణవంకలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, వీణవంక**



వీణవంక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1975 - 76 వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థినీ, విద్యార్థులు 48 సంవత్సరాల తరువాత కలుసుకొని వారివారి గత స్మృతులను పంచుకొని, వారి గురువులను సన్మానించడానికి అపూర్వ ఆత్మీయ సమ్మేళనం మార్చిలో 3వ తేదీన పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినందున ఆ బ్యాచ్ వారందరూ పాల్గొని దిగ్విజయం చేయాలని ఆహ్వాన కమిటీ సభ్యులు కోరుచున్నారు. ఆదివారం జరిగిన ముందస్తు సమావేశంలో మహాకళ రాంగోపాల్ రెడ్డి, యాదం సుధాకర్ రెడ్డి, సింగిరెడ్డి రాజిరెడ్డి, కర్ర లింగారెడ్డి, కర్ర గోవిందరెడ్డి, ఓరెం నారాయణ, కొమురవెల్లి శివకుమార్, సిహెచ్ బుచ్చి లింగం, కోట మొండయ్య, పొలయ్య, మొండయ్య లు పాల్గొన్నారు.

# భక్తుల కోసం మేడారంకు ప్రత్యేక బస్సు సర్వీసులు

**- డిఎం శ్రీకాంత్**

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ మహా కుంభమేళా జాతరగా పిలవబడే మేడారం సమ్మక్క జాతరకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ సామల శ్రీకాంత్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ బస్టాండ్‌లో శ్రీ సమ్మక్క - సారక్క మేడారం జాతర ప్రత్యేక బస్సులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేడారం వెళ్ళు పెద్దలకు 310 రూపాయలు, పిల్లలకి 170 రూపాయలు చార్జీ అవుతుందని అన్నారు. మహిళలకు మాత్రం ప్రయాణం ఉచితమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఐ మురళి, ఏఎంఎఫ్ సమ్మయ్య, టి. శివ రతన్ సింగ్, బస్టాండ్ మేనేజర్ వివిఆర్ రెడ్డి, సిబ్బంది సురేఖ, ఎస్ఎస్ రాణి, జాఫర్ సింగ్, ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణానికి అందరూ సహకరించాలి



**సూర్య, హుజురాబాద్**

పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వారా అందరూ సహకరించాలని సామాజిక కార్యకర్త నలుబాల వేణు గోపాల్ మేడారం ప్రయాణికుల వద్ద విస్తృతంగా ప్రచార%శీ% నిర్వహించారు. ఆదివారం హుజురాబాద్ బస్టాండ్ లో మేడారం వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేసింది. ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన క్యాంపులో నలుబాల వేణుగోపాల్ భక్తులతో మాట్లాడుతూ కోట్లాది మంది భక్తులు సమ్మక్క జాతరకు వస్తున్న సమయంలో తమ అవసరాల కోసం ప్రజలు ప్లాస్టిక్ వాడితే వాటి వల్ల పర్యావరణం చాలా దెబ్బతింటుందని అన్నారు. ప్లాస్టిక్ సంచులు, బాటిల్స్ వాడే బదులు ప్రత్యామ్నాయం వాడాలని అన్నారు. అటవీ ప్రాంతం నష్టం కాకుండా ప్రజలు చూసుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన మనమే పర్యావరణాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడితే భవిష్యత్ తరాలు ఇబ్బంది పడతాయని ఆయన అన్నారు. మేడారం వెళ్లే భక్తులు ప్లాస్టిక్ వాడడం మానుకోవాలని ఆయన సూచించారు. కాగా ప్లాస్టిక్ నివారణ కోసం పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ప్రచార%శీ% నిర్వహిస్తున్న సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ కృషిని డిపో మేనేజర్ శ్రీకాంత్ అభినందించారు.

# ప్రశంసలు అందుకుంటున్న తహసీల్దార్ రాజమణి

**- మార్పు తీసుకొస్తున్న తహసీల్దార్**

**సూర్య కొడిమ్యాల**






జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల తహశీల్దార్ బడే రాజమణి మండల ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు. గత వారం రోజుల క్రితం జిల్లాలో జరిగిన బదిలీలలో భాగంగా కొడిమ్యాల తహసీల్దార్ గా బదిలీ పై వచ్చిన తహసీల్దార్ బడే రాజమణి బుధవారం రోజు భాద్యతలు చేపట్టారు. కొడిమ్యాల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గా భాద్యతలు స్వీకరించిన బడే రాజమణి వెంటనే ప్రత్యేకంగా కార్యాలయ సిబ్బంది తోటి మాట్లాడి ప్రతి రోజు కార్యాలయం కు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలతో ఓపిక తోటి మాట్లాడాలని మొదట వారి విన్నపం ఎన్టీ అని విని తెలుసుకొని ఆ విన్నపాన్ని పరిష్కరించాలని ప్రతి ఒక్క అధికారి సమయ పాలన తప్పకుండా పాటించాలని సూచించారు. విధుల పై ఎవరు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదు అని అదేశాలు ఇచ్చారు. గత కొన్ని రోజులుగా పెండింగ్ లో ఉన్న సర్టిఫికెట్ ఫైల్ లను పరిశీలించి వెంటనే ప్రజలకు అందించారు. ముఖ్యంగా క్యాస్ట్,ఇన్ కామ్, రెసిడెన్షియల్, ఫ్యామిలీ, సర్టిఫికెట్ లను పూర్తి స్థాయిలో పరిశీలించి ధరకాస్తు దారులకు అందించారు. మండలం లోని కొంత మంది యువతి యువకులు ప్రభుత్వ ఉద్యోగాలను పొందడం జరిగింది. వారికి కావలసిన సర్టిఫికెట్ లను వారిని కార్యాలయం చుట్టు తిప్పిచ్చుకోకుండా వెంటనే అందించడం జరిగింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగాలు పొంది సర్టిఫికెట్ ల కోసం ఎదురు చూస్తున్న వారు మాట్లాడుతూ తహసీల్దార్ రాజమణి నీ ప్రత్యేకంగా అభినందించారు. గతంలో ఎప్పుడు ఈ విధంగ జరగలేదు ఒక సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయం చుట్టు తిప్పిచ్చుకునే వారు అని మీరు వచ్చిన తరువాత మార్పు కనపడుతుంది అని మా మండలానికి ఇలాంటి అదికారులు రావడం ప్రజలకు మేలు జరుగుతుంది అని తహసీల్దార్ బడే రాజమణి ని అభినందించారు . ఒక నిరుపేద కుటుంబానికి చెందిన పేద మహిళ తహసీల్దార్ కార్యాలయంకు శనివారం రోజు వచ్చి వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో ఉన్నారు అని మాకు ఆరోగ్య శ్రీ కార్డు కాని రేషన్ కార్డు కాని లేదు అని చెప్పడం తో వారికి వైద్యానికి కావలసిన బిలో బ్యాక్ వర్డ్ సర్టిఫికెట్ దారిద్ర్య రేఖకు దిగువనున్న సర్టిఫికెట్ ను దరకాస్థు దారులకు వెంటనే అందించారు. దీంతో ఆ ధరకాస్తు దారులు ఇలా గతంలో ఎప్పుడు జరగలేదు అని తహసీల్దార్ రాజమణి కి ధన్యవాదాలు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం చుట్టూ పరిశుభ్రంగా ఉండే విధంగా చేస్తున్నారు. మంచి వాతావరణం ఉండే విధంగా చెట్లను పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం కు వచ్చే వారిని ఎవరిని కూడా ఇబ్బంది పెట్టవద్దు అని పనులు పెండింగ్ పెట్టీ వారిని కార్యాలయం చుట్టు తిప్పుకోవద్దు అని ముఖ్యంగా సర్టిఫికెట్ లను వీలైనంత తొందరగా జారీ చేసి ధరకాస్తు దారులకు అందించాలని ధరకాస్తుదారుల నుండి కార్యాలయం కు వచ్చే పనుల కోసం ప్రజల నుండి ఎలాంటి వి ఆశించకుండా నిజాయితీ గా పని చేయాలని విధుల పై ఎవరు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదు అని తహసీల్దార్ కార్యాలయం సబ్బంది కి ప్రత్యేకంగా అదేశాలు ఇచ్చారు. నూతనముగా తహసీల్దార్ గా భాద్యతలు స్వీకరించిన బడే రాజమణి కేవలం వారం రోజులు మాత్రమే అవుతుంది. భాద్యతలు చేపట్టిన మొదటి రోజు నుండే ప్రజల తోటి మమేకం అవుతు ముందుగా వారి సమస్యను పూర్తి స్థాయిలో ఓపిక తోటి తెలుసుకొని ఆ సమస్యలను పరిస్కరిస్తున్నారు. దీంతో కొడిమ్యాల మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కార్యాలయం చుట్టు తిరిగిన పని చేసుడు దేవుడెరుగు కాని ధరకాస్తు దారుల తోటి గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ లు కనీసం మాట్లాడి వారి సమస్య ఎన్టీ అని పూర్తిగా వినే పరిస్థితి లేదు అని కార్యాలయం కు సర్టిఫికెట్ కోసం వచ్చిన ధరకాస్తు దారులు మార్పు వచ్చినట్టు కనపడుతుంది అని హర్షం వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన సందర్భం లోనే కాకుండా భవిష్యత్ లో కూడా ఈ జవాబు దారి తనంను ఎప్పటికి ఈ విధంగానే కొనసాగించాలని మరింత ఉత్సాహంగా నూతనముగా భాద్యతలు స్వీకరించిన బడే రాజమణి వారి సిబ్బంది పని చేయాలనీ మండల ప్రజలు కోరుకుంటున్నారు.




## లయన్స్ క్లబ్ వారి అల్పాహార వితరణ

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు మాట్లాడుతూ లయన్స్ పి.డి.జి ఎస్వీ తపాడియా పుట్టినరోజు మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు అనురాధ పెళ్లిరోజుల సందర్భంగా పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మరియు సిబ్బందికి అల్పాహార వితరణ కార్యక్రమం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ ఇల్లెందుల శ్రీధర్, వడ్డేపల్లి శ్రీనివాసన్, కోటగిరి తిరుమల చారి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## సి .ప్రభాకర్ గ్రంథాలయంలో స్టడీ సెంటర్ ప్రారంభం

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని సి ప్రభాకర్ గ్రంథాలయంలో ఆదివారం స్టడీ సెంటర్ ను మండల విద్యాధికారి గంగుల నారేశం చేతుల మీదుగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రుద్ర సుజాత శ్రీనివాస్, గ్రంథాలయ గౌరవ అధ్యక్షులు చిన్న విశ్వనాథం ,అధ్యక్షుడు రాస భూమయ్య ,ఎల్ నరేందర్, ఎమ్ రామకృష్ణ ,సుతారి రాములు ,ముక్రం ,రుద్ర నాగరాజు, అశోక్ గంగమణి, వెంకటేశ్వర్లు ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన తీర్మానం బీసీలకు ఒక వరం

**సూర్య, మెట్ పల్లి టౌన్**



బీసీ కులఘణన తీర్మానం అసెంబ్లీలో ఆమోదం తెలపడం అది బీసీలకు ఒక వరమని ఆదివారం పత్రిక విలేకరుల సమావేశంలో బీసీ విద్యార్థి జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కులగణన తీర్మానం బీసీలకు ఒక వారం గా మారుతుందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రజల వాస్తవ పరిస్థితులను మరియు వివరాలను శాస్త్రీయంగా స్వీకరించేందుకు సామాజిక ఆర్థిక కులగణన నూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రకమ ని అన్నారు. కులగణన లెక్కలు రాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 22 %శాతం నుంచి 42%శాతం శాతానికి పెంచాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం బిల్లుకు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ అలాగే కల్వకుంట్ల సుజిత్ రావు మరియు కొమిరెడ్డి కరంచంద్ లకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జెట్టి ప్రదీప్, ఈశ్వర్, శ్రీ వర్ధన్, తేజ మరియు ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఆది చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**సూర్య మేడిపల్లి/భీమారం**



మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం రోజు ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని అర్హులైన 84గురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దోనకంటి ఉమాదేవి రాజరత్నాకర్ రావు,తహశీల్దార్ వసంత,మేడిపల్లి,భీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంటు లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నారాయణరెడ్డి లు,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు,యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి,మేడిపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి,ఉపాధ్యక్షుడు మార్గం నర్సారెడ్డి,బీ సీ సెల్ ప్రెసిడెంట్ మాదం వినోద్,మండల జనరల్ కార్యదర్శి దనుషేట్టి రాజన్న, బీ సీ సెల్ ప్రధాన కార్యదర్శి స్వామి గౌడ్,సీనియర్ నాయకులు ఊరుమడ్ల నర్సయ్య,దాసరి శంకర్,ఎండీ సయ్యద్,ఎండీ జాఫర్,ముస్కెం జలంధర్ గౌడ్,నారాయణ గౌడ్,కృష్ణ గౌడ్,నాగరాజు,లచ్చ నాయక్,చేక్కపెల్లి శంకర్,సంజీవ్, బొమ్మెన ప్రశాంత్,కార్యకర్తలు,ప్రజలు,లబ్ధి దారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్గో ద్వారా భక్తుల ఇంటి వద్దకే మేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాదం

**సూర్య -కోరుట్ల**



భక్తుల సౌకర్యార్థం మేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాదం తో పాటు పసుపు,కుంకుమ ను నేరుగా భక్తుల ఇంటికి తెచ్చి ఇచ్చే సౌకర్యాన్ని టీఎస్ ఆర్టీసీ కార్గో సర్వీస్ అందిస్తుందని మేడారం జాతరకు వెళ్లలేని భక్తులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పైన పేర్కొన్న స్కానర్ ద్వారా నేరుగా గాని, పేటియం ఆఫ్ లో ఈవెంట్స్ లో నేరుగా 1 ప్రసాదం కు 299/- చెల్లించి బుక్ చేసుకోవచ్చును. అలాగే కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ద్వారా గాని, బస్టాండ్ లోని కార్గో ఏజెంట్ ద్వారా గాని ప్రసాదం ను బుక్ చేసుకోవచ్చని డిపో మేనేజర్ విజయ మాధురి తెలిపారు. మరిన్ని వివరములకు కోరుట్ల డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్ 9154298572ని సంప్రదించగల రణి డిపో మేనేజర్ తెలిపారు.

## అంబేడ్కర్ సంఘు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని అంబేడ్కర్ నగర్ లోని డాక్టర్ బి. ఆర్.అంబేడ్కర్ మాదిగ యువజన సంఘం నూతన కమిటీ అధ్యక్షుడు శనిగరపు రాజేష్, ఉపాధ్యక్షుడు శనిగరపు నరేష్,ప్రధాన కార్యదర్శి మోర్తాడ్ రాజశేఖర్,కోశాధికారి చిట్యాల ప్రభాకర్,లు అరుంధతి భవన్లో ఆదివారం నాడు ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సంఘా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మాదిగ యువజన సంఘం ఎన్నికల కమిటీ సభ్యులు చిట్యాల శ్రీనివాస్,బాపురపు వెంకట్,చిట్యాల లచ్చయ్య,మోర్తాడ్ లక్ష్మీ నారాయణ,చిట్యాల భూమయ్య,పేట భాస్కర్,తెడ్డు నడ్పి రాజం,చిట్యాల లక్ష్మణ్,బెక్కం అశోక్,రామిండ్ల రాంబాబు , సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి

**- మూడు లక్షల వరకు నష్టం**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామంలో అత్తెన మల్లేశం అనే రైతు కు చెందిన గొర్రెల మందపై ఆదివారం తెల్లవారుజామున ఊర కుక్కలు దాడి చేశాయి ఈ దాడిలో 30 పైగా గొర్రెలు మృతి చెందగా మరి కొన్ని గొర్రెలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సుమారు మూడు లక్షల వరకు నష్టం వాటిలిందని మల్లేశం ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వ స్పందించి తనకు సహాయం చేయాలని అధికారులను కోరాడు.

## పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ పద్మశాలి సేవా సమితి అద్వరంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కరీంనగర్ రేనే ఆసుపత్రి వైద్యులు వివిధ రుగ్మతల బాధితులను పరీక్షించి మందులను ఉచితంగా అందించారు. సేవా సమితి అద్యక్షులు కొక్కుల ప్రభాకర్ వైద్యులకు, హాజరైన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సేవచేయడమే లక్ష్యంగా వాణి నగర్ పద్మశాలి సేవాసమితిని ఏర్పాటు చేయడం జరిగిందని సభ్యుల సంపూర్తి సహకారంతో మొదటి సారి నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం సక్సెస్ అయ్యిందన్నారు. భవిష్యత్ లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాసం రఘు కుమార్, కోశాధికారి జుంజురు శ్రీహరి, ఉపాధ్యక్షులు నరేందర్, అసం శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కటకం రవీందర్, డైరెక్టర్లు శ్రీనివాస్, ఊరేడి భాస్కర్, సురేష్, రాజేందర్, చెన్న రఘు, రవి, చెన్న చంద్రయ్య, రవీందర్, ఎనగందుల నగేష్, మహిళా డైరెక్టర్లు జయశ్రీ, సుధ, లత, సూర్యకళ, అనురాధ సేవా సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం పైనుంచి పడగా ఒకరికి తీవ్ర గాయాలు

## - కారులో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్న సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం నుంచి గంగారం కు వెళ్లే ప్రధాన రహదారి పై ఆదివారం ఒకరు అదుపుతప్పి ద్విచక్ర వాహనంపై నుంచి పడగా తీవ్ర గాయాల య్యాయి. కాల్వ శ్రీరాంపూర్ నుంచి తన కారులో పెద్దపల్లికి ప్రయాణిస్తున్న మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ గంగారం శివారులో ద్విచక్ర వాహనము నుంచి కింద పడిపోయి తలకు గాయమై రక్తస్రావంతో లేవలేని స్థితిలో ఉన్న బాధితున్ని తన డ్రైవర్ సహాయంతో తన కారులో కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి తన మానవత్వాన్ని చాటుకున్నారు.టేకుమట్ల మండలం వేలిశాల గ్రామానికి చెందిన మల్లయ్య గంగారాం వైపు పోతుండగా ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి కింద పడిపోయాడు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆసుపత్రికి తరలించి దగ్గరుండి వైద్యులచే ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మల్లయ్య కుటుంబానికి సమాచారమిచ్చారు. స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్ కు సమాచారం ఇవ్వగా ఎస్సై సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రథమ చికిత్స అనంతరం బాధితున్ని 108 వాహనం ద్వారా మెరుగైన వైద్యం కోసం పెద్దపెల్లి కి తరలించారు. ద్విచక్ర వాహనము నుండి కింద పడగా గాయాలైన మల్లయ్య ను ఎవరు పట్టించుకోకపోవడంతో సారయ్య గౌడ్ తన సొంత వాహనంలో బాధితున్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు సారయ్య గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాధితున్ని ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్న సారయ్య గౌడ్ ను పలువురు అభినందించారు.

# సూర్య పెద్దపల్లి

## వాణి పాఠశాల విద్యార్థుల విహారయాత్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఆదివారం విహారయాత్రకు వెళ్లారు. ట్రినిటీ విద్యాసంస్థల కరస్పాండెంట్ దాసరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థి,విద్యార్థులు రెండు బస్సులలో హైదరాబాద్ కు తరలి వెళ్లారు. వండర్ లా కు వెళ్లడం తో పాటు, సచివాలయం, బిర్లా మందిర్,అంబేద్కర్ విగ్రహం,పార్క్ ను సందర్శించారు. 6,7,8,9 వ తరగతి విద్యార్థులను సందర్శనకు తీసుకెళ్లారు. వీరి వెంట ప్రిన్సిపాల్ ఎంఏ ఖయ్యూం, వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలీల, పీఈటీ బుద్దుల తిరుపతి, ఎండీ తాజుద్దీన్,కుమార స్వామి, లక్ష్మీ వెళ్లారు.

## హరిహర ఆలయంలో బ్రహ్మోత్సవాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని హరిహర దేవాలయంలో ఈనెల 20 నుండి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఎరబాటి రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని హరిహర దేవాలయంలో ఈనెల 20, 21 ,22 తేదీలలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు ఎర్రబాటి రాజేశ్వర రావు తెలిపారు. ఈనెల 20 మంగళవారం న ఉదయం గణపతి పూజతో ప్రారంభమై గౌరీ పూజ స్వస్తి పుణ్యాహచనము, నవగ్రహ, యోగిని క్షేత్రపాలక వాస్తు సర్వతోభద్ర మండప, ఆరాధన మంగళహారతి మంత్రపుష్పము సాయంకాలము అగ్ని ప్రతిష్ట గణపతి హెూమము సాయంకాల పూజ మంగళహారతి మంత్రపుష్పము తీర్థ ప్రసాద వితరణ, అలాగే 21 బుధవారం న ప్రాతక్కాల పూజ మూలమూర్తులకు మహా స్నాపన అభిషేకము మంగళహారతి మంత్రపుష్పము స్థాపిత దేవతహవణములు సాయంకాల పూజ మంగళహారతి మంత్రపుష్పం. ఈనెల 22 గురువారం న ఉదయం ప్రాతఃకాల పూజ మంగళ చండి హవనం రాత్రి శ్రీ పద్మావతి అలివేల మంగా సహిత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరుపబడును భక్తులందరూ ఆయా కార్యక్రమాలకు సకాలంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## వికలాంగులకు ట్రై సైకిల్ అందించిన సింగరేణి ఉద్యోగి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామం గోకుల్ నగర్‌కు చెందిన కొయ్యడ కిష్టయ్య కుమారుడు అనిల్ ,గంగినేని చంద్రయ్య కుమారుడు పవన్ కుమార్ వీరిద్దరు నడవలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న సింగరేణి కార్మికుడు రెండ్ల కుమార స్వామి రూ.20,000/- తో వీరిద్దరికీ బ్రేక్ వీల్ చేర్, అలయ్ వీల్ చైర్ లను అందజేశారు. ఈ సందర్భంగా రేండ్ల కుమార స్వామి మాట్లాడుతూ గ్రామంలో తన దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ కిష్టయ్య, కొయ్యడ కొమురయ్య,గడ్డి మల్లయ్య బొబ్బిలి మోహన్, కొయ్యడ సంపత్,జంగిలి కుమార్, శీలం లచ్చయ్య, కురుమల జగ్గయ్య, బుస జగన్, చిగురు సూర్యం, గోనె రాము, కురుమల శ్రీనివాస్, కొయ్యడ స్వామి,ఉప్పరి కుమార్, కొయ్యడ కిరణ్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 7వ వార్డ్ కాకతీయ స్కూల్ ఆవరణలో ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల.శ్రీధర్ బాబు చొరవతో మంజూరు అయిన అయిన సీసీ రోడ్డు పనులను ఆదివారం పూజ చేసి కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపీపీ అరెల్లి.దేవక్క-కొమురయ్య గౌడ్ ,మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల.తిరుపతి యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షుడు రొడ్డ.బాపన్న, రామగిరి మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు బండారి.సదానందం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు కు మేడారం ప్రసాదం అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి మేడారం వన దేవతలు సమ్మక్క సారక్క ల తీర్థ, ప్రసాదాలను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్ అందచేయడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు.

## మేడారం జాతరకు వెళ్లే బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో మేడారం జాతరకు వెళ్ళు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ తో పాటు జాతరకు వెళ్లే లహరి బస్సులను ఆదివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ముందుగా ఇక్కడికి గోదావరి నది ఒడ్డున జరగబోయే సమ్మక్క-సారలమ్మ జాతర పనులను అధికారులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగినట్లు వివరించారు. జాతర తేదీలు సమీపిస్తున్న తరుణంలో గోదావరిఖని, గోయిల్ వాడలో జరిగే జాతర ఏర్పాట్ల కు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతరకు వెళ్లే నూతన బస్సులకు ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించి, స్వయంగా బస్సులను నడిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ నాగభూషణం తోపాటు పలువురు డ్రైవర్లు, కండక్టర్లు, పోలీసు అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన బిజెపి నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై బి ఓంకార్ యాదవ్ ను కాల్వ శ్రీరాంపూర్ మండల బిజెపి నాయకులు ఆదివారం కలిసి ఆర్థిక శు భాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఎస్ ఐ ని సన్మానించిన వారిలో శ్రీరాంపూర్ బిజెపి మండల అధ్యక్షులు చిలువెరు సంపత్ కుమార్, తోటశ్రీదర్, పోగులశ్రీనివాస్, తాతరాజు, అజయ్, దాసరికృష్ణ, పురెళ్లదిలీప్ ,చిర్లంచతిరుపతి, దాసరిఆకాశ్, పురెళ్లఅభి, కేశవరెడ్డి బెరగణేష్ ముస్కుశివరామకృష్ణ తదితరు పాల్గొన్నారు.

## మేడారం జాతర కోసం పెద్దపల్లి నుండి 200 ప్రత్యేక బస్సులు

### - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఆదివారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ గ్రౌండ్ లో జాతర కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక బస్సులను ఎమ్మెల్యే విజయరమణారావు పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి నుండి 200 బస్సులను మేడారం జాతరకు నడుపుతున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందని అన్నారు రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరకు భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

### - బీసీ సంక్షేమ సంఘం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీసీల కుల గణనకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కులగణన పై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ బడుగు బలహీన వర్గాల బలోపేతమే లక్ష్యంగా అసెంబ్లీలో బీసీల కుల గణన అంశాన్ని ప్రవేశపెట్టిన అంశాన్ని ఆమోదించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బిసి సమాజం మొత్తం సంతోషాన్ని వ్యక్తం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కుల గణన కోసం చేపట్టాలని అనేక సార్లు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద , హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద దీక్ష చేసి బిసిల గురించి నిరంతరం పోరాటం చేస్తూ బిసిల అభ్యుదయానికి కృషి చేసిన బీసీల ఆరాధ్యదేవుడు జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితమే కులగణననీ వారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేగాక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు గంగుల కమలాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం కూడా బిసి కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు.

# సిరిసిల్లకు నీటిని అందించడంలో విఫలమైన కేటీఆర్

## - కేకే మహేందర్ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**



కాళేశ్వర జలాలు పక్క జిల్లాలకు తరలిపోతున్న సిరిసిల్ల నియోజకవర్గంలో చుక్కనీరు అందించడంలో కేటీఆర్ విఫలమయ్యాడని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు.సిరిసిల్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినదని చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నీటిని అందించడంలో ఎందుకు విఫలమయ్యాడని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 9,10,12 ప్యాకేజీలో పనులు ఎందుకు పూర్తి కాలేదని అన్నారు.మన ప్రాంతానికి కేటీఆర్ స్థానికుడు కాదు కాబట్టే కాళేశ్వరం జలాలను గజ్వేల్, సిద్దిపేటకు తరలించారని, సిరిసిల్లలో కాళేశ్వరం జలాలు రాకుండా చేశారని అన్నారు.ఎన్నో కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న కేటీఆర్ 200 కోట్లతో ఎందుకు కాళేశ్వరం జలాలను తేలేదని ప్రశ్నించారు.ఈ ప్రాంతంపై కేటీఆర్ కు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని,సిద్దిపేటలో హరీష్ రావు ప్రతి గ్రామానికి నీటిని అందించాడని,కేటీఆర్ మల్కపేట రిజర్వాయర్ ను పూర్తిగా నిర్వీర్యం చేశాడని అన్నారు.ఇప్పటికైనా ప్రజలు గమనించి స్థానికులు ఎవరో స్థానికేతరులు ఎవరు గుర్తించాలని కేకే మహేందర్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,పిసిసి కార్యవర్గ సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్య దేవరాజు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునురి బాలరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప,వైద్య శివప్రసాద్, గోలి వెంకటరమణ,యెల్లే లక్ష్మీనారాయణ,కోడం అమర్నాథ్,రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సీ సీ రోడ్డు నిర్మాణ పనుల కు శంకుస్థాపన చేసిన ఆది

**సూర్య మేడిపల్లి**



మండలంలోని తొంబర్రావ్ పేట్ గ్రామంలో ఆదివారం రోజు 5లక్షల రూపాయల ఈ జీ ఎస్ నిధులతో నిర్మించే సీ సీ రోడ్డు నిర్మాణ పనులకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాన చేశారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి,బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి,సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు,వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి,అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మార్గం నర్సారెడ్డి,బీ సీ సెల్ ప్రెసిడెంట్ మాదం వినోద్,జనరల్ కార్యదర్శి దనుషెట్టి రాజన్న, కార్యకర్తలు,మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను అక్రమిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

## - సీపీఐ జిల్లా సమితి కార్యదర్శి వెన్న సురేష్

**సూర్య జగిత్యాల టౌన్**



ప్రభుత్వ భూమిని పట్టా భూములుగా చూపిస్తూ ఆక్రమించుకుని విక్రయించే ప్రయత్నం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రభుత్వ భూములకు హద్దులు నిర్ణయించాలని సీపీఐ జగిత్యాల జిల్లా సమితి కార్యదర్శి వెన్న సురేష్ జగిత్యాల జిల్లా కలెక్టర్ ను కోరారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామ రెవెన్యూ శివారులో గల సర్వే నెంబరు 216, 211,205 లోని పట్టా భూములతో పాటు పక్కనే ఉన్న 231,213 ప్రభుత్వ భూముల సర్వే నెంబరులను కలుపుకొని ఏర్పాటు చేసిన అక్రమ లే ఔట్ ను వెంటనే తొలగించాలని కోరినట్లు వివరించారు. అట్టి ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. అక్రమ లే ఔట్లను ఏర్పాటు చేసిన వ్యక్తులు ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా చూయించి విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారని , అలాగే లేఅవుట్ అనుమతి లేకుండా ప్రభుత్వ, పట్టా భూములను విక్రయిస్తున్న వారికి సహకరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సంబంధించిన ఆధారాలు ధరణి పోర్టల్ ను పరిశీలిస్తే తెలుస్తుందని, సర్వే నెంబర్ 216లో 12 ఎకరాల 18 గుంటల స్థలం ఉంటే ఆ మొత్తం స్థలాన్ని రెండు గంటల చొప్పున నాలా కన్వర్షన్ చేసి రిజిస్ట్రేషన్లు చేసే ప్రయత్నం జరుగుతుందని, ధరణి పోర్టల్ పరిశించాల్సిందిగాఆయన కోరారు. అలాగే సర్వే నెంబరు 211,205 ల భూములను కూడా పరిశీలించాలని సురేష్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. భూమి కొనుగోలు చేసే ప్రజలు మోసపోకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా సమితి తరపున కోరానని సురేష్ తెలిపారు.

# అయోధ్యకు వెళ్ళిన మెట్ పల్లి విశ్వహిందూ పరిషత్ నాయకులు

**సూర్య మెట్ పల్లి టౌన్**

భలా రామచంద్రుని దర్శనానికి ఆదివారం మెట్పల్లి నుండి అయోధ్యకు వెళ్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికింద్రాబాద్ నుండి అయోధ్యకు స్పెషల్ ట్రైన్ ఆస్తా ఎక్స్ప్రెస్ లో విశ్వహిందూ పరిషత్ మెట్పల్లి నుండి విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారం, విశ్వహిందూ పరిషత్ ప్రకండ కార్యదర్శి మర్రి భాస్కర్, నగర కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, వీర పట్నం విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పసునూరి మారుతి లు అందరూ కలిసి వెళ్తున్నట్లు తెలియజేశారు.



# ఆకుపై శివాజీ మహారాజ్ చిత్రం

## - సూక్ష్మ కళాకారుడి ప్రతిభ

**సూర్య గొల్లపల్లి**



మండలంలోని రాఘవపట్నంకు చెందిన కవి, సూక్ష్మ కళాకారుడు, లీఫ్ ఆర్టిస్ట్ గాలిపెల్లి చోళేశ్వర్ చారి శివాజీ మహారాజ్ చిత్రాన్ని ఆదివారం ఆకు మీద చిత్రీకరించాడు. ఈ సందర్భంగా చారి మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ఎందరికో ఆదర్శమైన వ్యక్తి అని సువిశాలమైన భారతదేశాన్ని నిర్మించడం కోసం పాటుపడిన వ్యక్తి శివాజీ మహారాజ్ . ఒక కులానికో మతానికో చెందిన వ్యక్తి కాదని, స్త్రీల పట్ల ఎంతో గౌరవాన్ని కనబరుస్తూ వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన అటువంటి వారిని కఠినంగా శిక్షించారన్నారు. ప్రతి స్త్రీని తన తల్లి అనే భావనతో చూసిన గొప్పనైన చక్రవర్తి శివాజీ మహారాజ్. యువతలో ఇప్పటికీ ఒక ఉత్సాహాన్ని తెప్పించిన పేరు శివాజీ మహారాజ్ ఆదర్శవంతమైన జీవితానికి నిదర్శనం అన్నారు. భారత దేశ యువత శివాజీ మహారాజ్ ,వివేకానందుడు లాంటి ఎందరో మహానుభావులను యువతకి ఆదర్శంగా తీసుకొని వారి మార్గంలో యువత నడవాలని భారత దేశ పేరు,ప్రఖ్యాతలను ప్రపంచాన్ని నలుమూలల చాటుతూ ఎదగాలని ఆశిస్తూ ఈ చిత్రాన్ని యువతకి, శివాజీ మహారాజ్ అభిమానులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు . ఈ చిత్రాన్ని చిత్రించడం పట్ల గ్రామ ప్రజలు, శివాజీ యూత్ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు .



# సమ్మక్క జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన ఉదయనందన్ రెడ్డి

**సూర్య వీణవంక:**



వీణవంక మండల కేంద్రంలోని సమ్మక్క – సారలమ్మ జాతర ఏర్పాట్లను ఆదివారం యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పరిశీలించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శ్రీ సమ్మక్క – సారలమ్మ జాతరకు వచ్చే ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు అన్ని రకముల వసతులు ఏర్పాటు చేశారని, విద్యుత్తు, మంచి నీటి పనులు, రోడ్ల పనులను పూర్తి చేశారని పేర్కొన్నారు. కావున మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు ఎలా చేయాలో పని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రభాకర్, మహమ్మద్ హామీద్, సాహెబ్ హుస్సేన్, సముద్రాల బిక్షపతి, నీల ఎల్లయ్య, మేకల సమ్మిరెడ్డి, అమృత ప్రభాకర్, మాదాసి సునీల్, కొమురయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఛత్రపతి శివాజీ విగ్రహా ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



చత్రపతి శివాజీ 396వ జయంతిని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని ఆరె వాడలోనీ శివాజీ నగర్ లో ఈనెల 19వ తేదీ సోమవారం రోజున చత్రపతి శివాజీ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చే నిర్వహిస్తున్నట్లు ఆరె సంఘం నాయకులు తెలిపారు. శివాజీ విగ్రహా ఏర్పాటుకు శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి లక్ష రూపాయల విరాళం అందజేశారని వారు తెలిపారు. విగ్రహావిష్కరణ అనంతరం సభ నిర్వహిస్తున్నట్లు, అనంతరం అన్నదానం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో పాటు ఏసిపి శ్రీనివాస్ జీ, కౌన్సిలర్ ప్రతాప కృష్ణ, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుల సంఘ పెద్దలు హాజరవుతారని వారు తెలిపారు.

# శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాప మహోత్సవంలో పాల్గొన్న యుప్ టీవీ అధినేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహా గణపతి పార్వతి దేవి సమేత మహా లింగేశ్వర స్వామి ఆలయం ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరుగుతుంది. ఇందులో భాగంగా ఆదివారం యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాప మహోత్సవంలో పాల్గొన్నారు. నూతన ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఉదయనందన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వాల శైలజ బాలకిషన్ రావు, మాజీ సర్పంచ్ జ్యోతి రమేష్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్, కో ఆప్షన్ మెంబర్ అమీద్, మేకల ఎల్లారెడ్డి, మేకల సమ్మిరెడ్డి, అమృత ప్రభాకర్, నారాయణ, చిట్టి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల్ రూరల్ మండలం కల్లెడ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి ప్రవీణ్ రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# కులగణన పై బీసీ నేతల హర్షం

**సూర్య సిరిసిల్ల టౌన్**

బీసీల కులగణన చిరకాల వాంఛను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలియజేస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ ంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ బీసీ కులగణనతో రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం సాకారం అవుతున్నదని అన్నారు.బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీల కళలను నెరవేర్చడానికి బీసీ కులగణనను చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్తులో బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే బీసీ కులగణన జరిగి తీరాల్సిందేనని, కులగణన అనంతరమే




స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహించాలని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేయాలని కోరారు.బీసీ ప్రధానిగా మోడీ 10 సంవత్స రాలుగా కొనసాగిన ఇంతవరకు ఓబీసీ మంత్రిత్వ శాఖను కేంద్రంలో ఏర్పాటు చేయలేదని, చట్టసభ లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ఆరోపిం చారు. బీసీలకు విద్యా,ఉద్యోగ,ఆర్థిక రాజకీయ రంగంలో జనాభా ప్రతిపాదికన వాటా కల్పించి బీసీలకు న్యాయం చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు.బీసీ కులగణన చేపట్టాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనె ఎల్లప్ప,తడుక కమలాకర్, సామల తిరుపతి,నల్ల శ్రీకాంత్,గాజుల సాగర్,అల్లే బాలరాజు, మార్గం లక్ష్మణ్,దొంత రవి,బచ్చు ప్రసాద్,దువ్వాళా కొండయ్య,చిందం శ్రీధర్,బిట్ల రాఘవులు,వెంగళ ప్రమోద్, ఇల్లంతకుంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులుగా దేశారాజు తిరుపతి

**సూర్య. ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండల, గ్రామ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన అధ్యక్షులు గా దేశరాజు తిరుపతి,కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణ మండల మనుమయ సంఘం అధ్యక్ష, కార్యదర్శి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా తిప్పారపు శ్రీనివాస్, కోడిముంజ రవి, ప్రధాన కార్యదర్శిలుగా కోడిముంజ తిరుపతి, కోశాధికారిలుగా తిప్పారపు సురేష్ కుమార్, సహాయక కార్యదర్శిలుగా కొత్తపల్లి విఠల్, సలహాదారులుగా తిప్పారపు హన్మండ్లు, మొగోలుజు వెంకట చారి లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు..

ఇల్లంతకుంట గ్రామ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్ష, కార్యదర్శి కార్యవర్గాన్ని నియమించారు. పట్టణశాఖ అధ్యక్షులుగా తిప్పారపు స్వామి, ఉపాధ్యక్షులుగా తిప్పారపు నాగరాజు, లంకోజు చంద్రం, ప్రధానకార్య దర్శిలుగా నాగసముద్రాల రాజు, కోశాధికారిలుగా రాంపెల్లి రమేష్, సహాయక కార్యదర్శిలుగా తిప్పారపు సతీష్, ముఖ్య సలహదారులుగా నాగసముద్రాల నర్సింహ చారి, తిప్పారపు శ్రీనివాస్‌లి లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు తీసుకెళ్తారని, తమ ఎన్నికకు సహకరించిన కుల బాంధవులందరికీ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లిమాజీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు సంతోష్,లి వెలిచాల రాజేశం, చందనం చంద్రమౌళి, తిప్పారపు రాజేశేఖర్, వెలిచాల కిషన్, తిప్పారపు శ్రీనివాస్, అన్నాజీ బ్రహ్మయ్య, తిప్పారపు రవి, తిప్పారపు రాజమౌళి, కొత్తపల్లి లక్ష్మీనారాయణ, తిప్పారపు సత్యనా రాయణ, కోడిముంజ శ్రీనివాస్, నాగసముద్రాల సంతోష్, కోడిముంజ లక్ష్మన్, తిప్పారపు వంశీ, నాగసముద్రాల బాలకృష్ణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేటలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**- సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి.**

**- లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్**

**సూర్య కోనరావుపేట**



గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు కోనరావుపేట మండల కేంద్రంలో లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులతో కలిసి బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రైతు వేదిక వరకు ర్యాలీ వెళ్ళి ఉత్సవాలను ప్రారంభించారు.ఉత్సవాల్లో గిరిజనుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఐక్యవేదిక అధ్యక్షుడు నరేష్ నాయక్ మాట్లాడుతూ.... మండల కేంద్రంలో గిరిజన భవన్ నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని ప్రకటించాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో టా ను నాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్, రాష్ట్ర సమన్వయకర్త రమేష్ నాయక్, సిద్ జాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మాజీ జడ్పిటిసి గొట్టే రుక్మిణి, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కౌన్సిలర్ చేరిక

**సూర్య వేములవాడ**



వేములవాడ మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ కండువా కప్పి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ కు ఆది శ్రీనివాస్ కండువా కప్పి, కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. దీంతో రాబోవు పార్లమెంట్ ఎన్నికల ముందు వేములవాడ బీఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- చాడ వెంకటరెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్య కార్మికులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సిరిసిల్లలో ఉపాధి హామీ కార్మికుల జిల్లా స్థాయి సదస్సు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నాగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఒకవైపు ఉద్యమం నడుస్తున్నప్పటికీ ప్రభుత్వం దిగి రాకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మతతత్వ విధానాల్ని అవలంబిస్తూ ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని చెడగొడుతున్నారని అన్నారు. ఎన్నో ఏళ్ళుగా చట్టబద్ధత కలిగిన ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించక నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.రైతుల హక్కులను కాలరాసే చట్టాలను వెనక్కి తీసుకోవాలని లేకుంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం బాల మల్లేష్ , సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,జిల్లా కార్యదర్శి కడారి రాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగం అంజన్న,ఏఐటిసి నాయకులు అజ్జు వేణు,మీసం లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మోని లక్ష్మణ్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.






# క్రీడలు ఉపాధి కి బాటలు

**- ఎస్సై. డి. సుధాకర్.**



**సూర్య. ఇల్లంతకుంట**

క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు దేహ దారుఢ్యాన్ని పెంపొందుతూ, క్రీడాకారులకు క్రీడలు ఉద్యోగ ఉపాధికి బాటలు వేస్తాయని ఎస్సై దాస సుధాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎస్సై హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు.క్రీడా మైదానంలో స్నేహ బావం పెరుగుతుందన్నారు.అదే విధంగా యువత సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. గ్రామాభివృద్ధి లో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, యూత్ సభ్యులు, క్రీడాకారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న సంగారెడ్డి ఎస్పీ

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం సంగారెడ్డి ఎస్పీ సి రూపేష్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతిరావు ప్రోటోకాల్ పరిరక్షకులు సిరిగిరి శ్రీరాములు స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, సీఐ కరుణాకర్ ఎస్ఐ దిలీప్ ఉన్నారు.

# మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి

**సూర్య వేములవాడ**



చందుర్తి మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా దూది శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం మర్రిగడ్డ గ్రామంలో రెడ్డి సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా పూడూరి ప్రశాంత్ రెడ్డి, నల్ల ఆనంద రెడ్డి, మండల రెడ్డి యూత్ అధ్యక్షులుగా పూడూరి జీవన్ రెడ్డి ఉపాధ్యక్షులుగా సంతపురి బాలకృష్ణ రెడ్డి, కూతురు మహేందర్ రెడ్డిలను ఎన్నుకున్నారు.

# జగిత్యాల సివిల్ ఆస్పత్రిలో లిక్కర్ సీసాల కలకలం

**- లిక్కర్ వాతావరణం లో మహిళలకు భద్రత కష్టమే - ఆస్పత్రి ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం**

**సూర్య జగిత్యాల అర్బన్**

స్థానిక జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ లో గల సివిల్ ఆస్పత్రిలో లిక్కర్ బాటిల్ లు పేషంట్ల బాత్ రూమ్ లలో కనిపించడం కల కలం రేపింది. విషయాన్ని తెలుసుకున్న ఆస్పత్రి ఉన్నత వైద్యాధికారి అక్కడే ఉన్న సూపర్ వైజర్ ను పరిశీలించమని తెలుపగా హుటాహుటిన ఈ ఎస్ ఆర్ పేషంట్ల ఎమర్జెన్సీ గదులకు అనుసం ధానంలో ఉన్న మూత్రశాలను గమనించగా సుమారు 20 లిక్కర్ సీసాలు కనిపించడంతో అక్కడే ఉన్న సూపర్ వైసర్ పారిశుధ్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది తోపాటు పేషంట్ తరపు బంధువులు ఆ విస్కీ సీసాలను చూసి ఆశ్చర్యాని కి గురయ్యారు. పేషెంట్లు ఉన్నచోట ఆస్పత్రి సిబ్బంది ఎవరో రోజు మందు తాగుతూ లిక్కర్ సీసాలను మూత్రశాలల గోడపై ఉంచడం సరికాదని, అదేవిధం గా పేషెంట్లను చూసుకో వడానికి అధికంగా మహిళలే ఉంటారని లిక్కర్ తాగిన మత్తులో మహిళకు ఇబ్బంది ఉండే పరిస్థి తులు మెండుగా ఉన్నాయని, వారికి భద్రత ఉండదని అక్కడే ఉన్న సూప ర్ వైజర్ ను నిలదీయగా ఈ లిక్కర్ సీసాలు ఎవరో పేషెంట్ తరపు బంధువులు తాగుతున్నారని ఆరోపి ంచగా, చావు బతుకుల్లో ఉన్న పేషం ట్ తరపు బంధువులు ఎందుకు లిక్కర్ తాగుతా రని ,పేషంట్ల ఆలనా పాలనా చూసుకునే పేషం ట్ తరపు బంధువులపై ఆరోపణలు చేయడం సరికాదని ఆగ్రహించగా దీనిపై ఆసుపత్రి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తప్పు చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని పేషం ట్లకు, పేషంట్ తరపు బంధువులకు తెలపడంతో వాదోపవాదనలు ముగిసాయి. ఇకనైనా లిక్కర్ తాగే సిబ్బందిపై తగు చర్యలు తీసుకొని మహిళలకు పేషంట్ తరపు



బంధువులకు ఎలాంటి ప్రమాదం లేకుండా కాపాడాలని ప్రజలు, విద్యావంతులు జగిత్యాల జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.



# మేడిగడ్డ బ్యారేజ్ కు మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు ఇవ్వాలి

**- రైతులకు ఇచ్చే సాగునీరు మీద ప్రభుత్వం లెక్కలు వేయద్దు - మాజీ పార్లమెంట్ సభ్యులు : బోయినపల్లి వినోద్ కుమార్**

**సూర్య - మానకొండూర్ :**

మేడిగడ్డ బ్యారేజ్‌లో కుంగిన పిల్లర్లకు వెంటనే మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు.మానకొండుర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ 5 మండలాల పార్టీ అధ్యక్షులతో బోయినిపల్లి వినోద్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృ ష్ణారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చాలా మంది రైతులకు కరెంట్, సాగునీరు



సకాలంలో అందడం లేదని రైతులు వారి దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు.మరో నాలుగు నెలల్లో గోదావరికి పెద్ద ఎత్తున్న వరదలు వచ్చే అవకాశం ఉందని మేడిగడ్డ బ్యారేజ్ ప్రాజెక్ట్ ను కాపాడేందుకు మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని ఇంకా నష్టం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లలో ఏమైనా తప్పిదాలు జరిగితే విచారణ చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు.రైతుల కోసం ప్రభుత్వాలు అందించే కరెంట్, సాగునీరు మీద ఆర్థిక లెక్కలు వేసుకోవద్దన్నారు.ప్రభుత్వంలో ఎవరు ఉన్న ప్రజల ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ఉంటుంద న్నారు. తప్పు చేసిన వారిని శిక్షలు పడాల్సిందే కానీ తప్పులు జరిగాయని రైతులతో బ్రతుకులతో చెలగాటం ఆడద్దన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణా రావు, ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్,రమేష్, ఎంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మి పుల్లయ్య పోరాటం మరువలేనిది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- గుమ్మి పుల్లయ్య స్మారక స్థూపం ఆవిష్కరణ**

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు గుమ్మి పుల్లయ్య స్మారక స్థూపాన్ని సీపీఐ జాతీయ నాయకులు చాడా వెంకటరెడ్డితో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తనదైన పోరాటం చేసి పీడిత ప్రజలకు అండగా నిలిచిన వేములవాడ పట్టణానికి చెందిన మహా నాయకుడు గుమ్మి పుల్లయ్య స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు ఆయన ఆలోచన విధానం పోరాటపటిమా ఈ స్థూపాన్ని చూసినప్పుడు ఒక స్ఫూర్తిగా ఉంటూ వారి అడుగుజాడల్లో నడవడానికి, ఒక చిహ్నంగా ఉంటుందన్నారు. గుమ్మి పుల్లయ్య పేద ప్రజల హక్కుల కోసం,అణగారిన వర్గాల కోసం పోరాటం చేస్తే వారి కుమారులు సామాజిక దృక్పథంతో,కరోనా సమయంలో వారు చేసిన సేవలను కొనియాడారు. ఆనాడు ఇక్కడి ప్రాంతంలో అణిచివేయబడుతున్న పేద ప్రజల కోసం, వారి హక్కుల కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేశారు. గుమ్మి పుల్లయ్య ఆలోచనలు ముందుకు తీసుకెళ్తు పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తానని తెలిపారు.

# అల్ఫోర్స్ విద్యారులకు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు,

**సూర్య,కరీంనగర్ రూరల్**



అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యారులకు సి.వి. రామన్ సైన్స్ ఒలంపియాడ్లో రాష్ట్ర స్థాయి ప్రధమ ర్యాంకులు సాధించినట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ . వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం కొత్తపల్లి ఆల్ఫోర్స్ ఈ టెక్నో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను చైర్మన్ నరేందర్ రెడ్డి అభినందించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సైన్స్లో పలు సంస్కరణలను ప్రవేశపెట్టి చరిత్రలో నిల్చిపోయినటువంటి గొప్ప వ్యక్తి సి.వి రామన్ అన్నారు, ఆయన తెలుపుబడిన సిద్దాంతాలు నేటికి ఎంతో మందికి మార్గదర్శకమని సైన్స్కు దిక్సూచి అని తెలిపారు,రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన వారిలో శివస్మరణ్ రెడ్డి, ప్రధమ, అన్షుల్, 7వ తరగతి, ప్రధమ మరియు కై. శ్రీచరణ్ రెడ్డి, నాల్గోర్యాంకు,జిల్లా స్థాయి స్థాయి ర్యాంకులు సాధించిన వారిలో ఎన్.పి.క్రిష్ణ చైతన్య, 6 తరగతి, ప్రధమ ర్యాంకు, ఎన్. వినాయక్, 6వ తరగతి, ద్వీతీయ ర్యాంకు, జి.సాయి సంహిత్, 7వ తరగతి, సహర్ష, 6వ తరగతి, ద్వీతీయ ర్యాంకు మరియు చాలా మంది విద్యార్థులకు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించారని హార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి టీమ్ కు ఎన్క్వాస్ షీల్డ్ ను అందజేసిన కలెక్టర్

**సూర్య వేములవాడ టౌన్ :**



రోగులకు అత్యుత్తమ, నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని విభాగాల మెరుగైన నిర్వహణకు గానూ వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం నుండి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్క్వాస్) సర్టిఫికెట్ పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కి ఎక్వా స్ షీల్డ్ అందజేశారు ఫార్మసీ, ఓపీడీ, అడ్మిన్, రేడియాలజీ, ఎమర్జెన్సీ, ఆక్సిలరీ సర్వీసెస్, ఐపీడీ, ఓటీ, ల్యాబ్, మెటర్నిటీ వార్డ్ లలో అందిస్తున్న సేవలకు గానూ ఎన్ క్వాస్ సర్టిఫికేషన్ లేబర్ రూమ్ మెరుగైన నిర్వహణకు గానూ లక్ష్య ప్రోగ్రామ్ లో భాగంగా సర్టిఫికేషన్ ను, అలాగే పిడియాట్రిక్ విభాగంలో ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు గానూ ముస్కాన్ సర్టిఫికేషన్ ను వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి కైవసం చేసుకుంది. అవార్డు మీ బాధ్యతను మరింత పెంచిందని, ఇదే స్ఫూర్తితో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డా. ఆర్.మహేష్ రావు, ఇన్చార్జ్ డిఎంహెచ్వో రజిత , ఆఫీసు సూపరింటెంట్ నాగరాజు, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ విద్యాసాగర్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రాచపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**- ముఖ్య అతిథిగా హాజరైన వొడితల ప్రణవ్**

**సూర్య, ఇల్లందకుంట**

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.. ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం జమ్మికుంట పట్టణానికి చెందిన సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హాజరయ్యి శిబిరాన్ని ప్రారంభించారు..ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, ఈ మెగా వైద్య శిబిరంలో డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు అవసరమైన మందులు అందించిన ఆసుపత్రి వైద్యులను ఆయన అభినందిం చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించుటకు ఆరోగ్యశ్రీ ని 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దొంతుల రాజేశం, మడిపల్లి సంతోష్, మడిపల్లి కుమార్, మాచర్ల నాగరాజు లను అభినందించారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపించేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కిషోర్ కుమార్, ముషం సురేష్, ఉడుగుల సురేష్, ముశం ప్రణీత, ఉడుగుల అనిత, ఆస్పత్రి మేనేజర్ కిరణ్, సిబ్బంది, గ్రామశాఖ మల్లేష్, మండల అధ్యక్షులు ఇంగిలి రామారావు,మాజీ జడ్పిటిసి అరుకాల వేరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గుడెపు సారంగపాణి, హైదరాబాదు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీం,జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు సుంకరి రమేష్, వంగ రామకృష్ణ, సతీష్ రెడ్డి, శ్రీనివాస్, సజ్జు, నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ ఇల్లందకుంట మండల అధ్యక్షులు అన్వేష్, రవీందర్, అన్నం ప్రవీణ్,పర్లపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



